07ATP16_07ATP16.qxd 16-10-2023 PM 11:32 Page 1



## విద్యార్థులు లక్ష్యం వైపు పరుగులు తీయాలి

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న డిఎస్పి గంగయ్య

ప్రతి ఒక్క విద్యార్థికి ఒక లక్ష్యం వుండాలని ఆ లక్ష్యం వైపు విద్యార్థులు పరుగులు తీయాలని డిఎస్పి గంగయ్య పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి గంగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, డిఓఎ నటరాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ ఎంసి భానుప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండలంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం, ఆయన చెప్పిన మాటలు తూచా తప్పకుండా జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు బండిగారు రాజశేఖర్‌రెడ్డి, మద్దిలేటి గోపాల్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి



కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కరువు పరిస్థితులను అధిగమించేందుకు, వలసల నివారణ, ఉపాధి పనులు తక్షణం ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17వతేదీన అనంతపురం జిల్లా కేంద్రంలోని సంగమేష్ ఫంక్షన్‌హాల్‌లో జరుగు రాష్ట్ర సదస్సుకు మండల వ్యాప్తంగా వున్న వ్యవసాయ కూలీలు, రైతు కూలీలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెద్దిరాజు కోరారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, పెద్దన్న, రామాంజినేయులు, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో 5 వినతులు

**యల్లనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



తహాశీల్దార్‌కు వినతి అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 5 వినతులు వచ్చినట్లు తహాశీల్దార్ సుమతి తెలిపారు. ఇందులో డిపట్ట కోసం రెండు, యల్లనూరు కాలువ పూర్చారని ఒకటి, యల్లనూరు ఎస్‌సి స్మశానవాటిక సిసి రోడ్డు కావాలని ఒకటి, పెద్దమల్లేపల్లి స్మశానవాటికకు సంబంధించి ఒకటి వినతులు వచ్చినట్లు తహాశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు, ఎఆ రామకృష్ణుడు, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హౌసింగ్ ఎఇ సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన గాయత్రీమాత

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని సంజీవనగర్ రోడ్డులో వెలసిన శ్రీగాయత్రిదేవి అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనము, ఋత్విగ్వరణం, పంచగవ్యప్రాసనం, అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చారుగుండ్ల వెంకటరమణ, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె శాంతిశ్రీ పుట్టినరోజును పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిశ్రీ కుటుంబసభ్యులు యజ్ఞేశ్వర, ఆశ్రమ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణ

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలోని శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు సోమవారం శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్న అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## పూడికతీత పనులను పరిశీలన

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పూడికతీత పనులను పరిశీలిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

పట్టణంలోని పాతకోట, జికె స్ట్రీట్‌లో జరుగుతున్న అండర్‌డ్రైనేజిలో పూడికతీత పనులను సోమవారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. పట్టణ ప్రజలకు తలెత్తిన ఈ డ్రైనేజి సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రైవేటు కార్మికులను ప్రత్యేకంగా నియమించి డ్రైనేజి చాంబర్లలో పేరుకపోయిన పూడికను తీసివేయిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లోని మురుగునీరు వెళ్లే చాంబర్లలో పూడికతీతపనులను పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన వారికి సూచించారు.

## అరకటవేములలో మాజీమంత్రి శైలజానాథ్

**పుట్లూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గ్రామంలో పర్యటిస్తున్న శైలజానాథ్

మండలంలోని అరకటవేముల గ్రామంలో సోమవారం మాజీమంత్రి శైలజానాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఆయన వెంట నాయకులు రంగయ్య, విష్ణు, వెంకటరెడ్డి వున్నారు.

## చెస్‌లో తాడిపత్రి క్రీడాకారుని ప్రతిభ

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



చెస్ క్రీడలో ప్రతిభ చూపిన రాచమల్ల కౌశిక్‌రెడ్డి

ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్‌లో తాడిపత్రి పట్టణానికి చెందిన రాచమల్ల కౌశిక్‌రెడ్డి అనే క్రీడాకారుడు అత్యంత ప్రతిభ కనబరిచాడు. పట్టణంలోని సంజీవనగర్ ఒకటవరోడ్డులో నివాసం వుంటున్న శైలజ, లక్ష్మీనాథ్‌రెడ్డిల కుమారుడు రాచమల్ల కౌశిక్‌రెడ్డి ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ తరుపున విడుదల చేసిన ఏఐసిఎఫ్ ఫిడే రాపిడ్ రేటింగ్ విభాగంలో 1010ను కైవశం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆల్ అనంతపూర్ చెస్ సొల్యూషన్ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి ఉదయ్‌కుమార్‌నాయుడు, కోశాధికారి ఇంటూరి కిషోర్‌నాయుడులు క్రీడాకారునితో పాటు అతని తల్లిదండ్రులను అభినందించారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



బాల్య వివాహాలను నిరోధిస్తామంటూ ప్రతిజ్ఞ చేస్తున్న సంఘం సభ్యులు

**యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

యాడికి, పెద్దపేట, రాయలచెరువు, తదితర గ్రామాల్లో సోమవారం ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. పెద్దపేట గ్రామంలోని శివశక్తి గ్రామ సంఘంలో బాల్య వివాహల నియంత్రణ 2006 చట్టం గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాలు, పర్యావసానంగా సమాజానికి ఏ విధంగా నష్టం కలుగుతుందో సంఘం సభ్యులకు వివరించారు. అనంతరం 14, 18 సంవత్సరాలలోపు బాల బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ద్వాక్రా సంఘాలు, గ్రామ సంఘం లీడర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి : సిపిఐ



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో తహాశీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సి.మల్లికార్జున, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. పండ్ల ఫలాల ప్రాసెసింగ్ యూనిట్లు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, జిల్లా రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి ఓబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా కె.కలందర్



బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికైన ఎపి వివిధ శాఖల రాష్ట్ర ఉద్యోగుల సంఘం శ్రేణులు దృశ్యం

**గుంతకల్లు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

అమరావతిలో జరిగిన ఎన్నికల నిర్వహణలో ఎ.పి.ఇరిగేషన్, రోడ్స్ బిల్డింగ్స్, పబ్లిక్ హెల్త్ పంచాయితీరాజ్, మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం నూతన అధ్యక్షుడుగా కె.కలందర్ ఎన్నికైనట్లు ఎ.పి.జెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయనతో పాటు సదరు సంఘం ప్రధాన కార్యదర్శిగా వి.గౌరునాయుడు, ఉపాధ్యక్షుడుగా ఎ.ధర్మారావు, గౌరవాధ్యక్షులుగా డిజి ప్రసాద్‌రావు ఎన్నికైనట్లు ప్రకటిస్తూ సభ్యులకు అభినందలు తెలియచేశారు.

## మట్కా బీటర్లు అరెస్టు

**కదిరి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మట్కా నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి రూ.50,200 స్వాధీనం చేసుకున్నట్లు కదిరి పట్టణ సిఐ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు కదిరి పట్టణానికి చెందిన షేక్ ముభారక్, మోదిన్‌ఖాన్ ఇద్దరు స్థానిక రాయచూరు రోడ్డులో మట్కా చీటీలురాస్తుండగా తనకు వచ్చిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## 6 మంది పేకాటరాయుళ్ల బైండోవర్

**యల్లనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో పేకాట ఆడుతున్న 6 మందిని సోమవారం బైండోవర్ చేసినట్లు సిఐ సుబ్రమణ్యాం తెలిపారు. పేకాటరాయుళ్లకు స్థానిక పోలీసుస్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం తహాశీల్దార్ సమక్షంలో బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే రౌడీషీట్ నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

## నూతన వస్త్రాలు పంపిణీ చేసిన సామకోటి

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



వస్త్రాలను పంపిణీ చేస్తున్న సామకోటి

భగవాన్ సత్యసాయి భక్తుడు, జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ అరకొర జీతాలతో జీవితాలన్ని నెట్టుకొస్తున్న పారిశుధ్య కార్మికులకు తన వంతు వితరణగా నూతన వస్త్రాలను అందచేయడం జరిగిందన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గంలో ప్రేమే లక్ష్యం సేవే మార్గం అన్న సేవాభావంతో ప్రజా సేవలో తరిస్తున్నానన్నారు. ఇతరులకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరే చోట ఉండదన్నారు. ప్రజా సేవలో తాను ఎల్లవేళలా ముందటానని ఎవరికైనా ఆపద వస్తే తనకు తెలియచేయాలన్నారు.

**చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలి** : టిడిపి అధినేత మాజీ సిఎం చంద్రబాబు ఆరోగ్యంగా క్షేమంగా ఉండాలని, చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని తన స్వగృహంలో రుద్రాభిషేక పూజలు నిర్వహించినట్లు సామకోటి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు నిజాం, రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి అంజినప్ప, తెలుగు యువత కార్యదర్శి సుధాకర్, ఎంపీటిసి శ్రీనివాసులు, టిడిపి నాయకులు సాదీ నాగరాజు, షబ్బీర్, శ్రీనివాసులు, అంజినప్ప, జెరిపిటి ప్రసాద్, వార్డు మెంబర్ ఆంజనేయులు, నాగరాజు, పీట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్థావరంపై పోలీసులు దాడులు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



మద్యం వివరాలు తెలుపుతున్న ఎస్సై

మండల కేంద్రంలోని ఒ కర్నాటక మద్యం విక్రయ స్థావరంపై సోమవారం ఎస్సై బి మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. టిన్నూ స్కూల్ వద్ద ఉన్న చర్చివీధిలో ఇడగొట్టు రాఘవయ్య కుమారుడు ఇడగొట్టు శ్రీరాములు అను వ్యక్తి 192 టెట్రా ప్యాకెట్లు అక్రమ కర్నాటక మద్యం పెట్టుకుని ఇంటి వద్ద విక్రయాలు సాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అతన్ని అరెస్ట్ చేసి మద్యాన్ని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండు నిమిత్తం కదిరి కోర్టుకు పంపినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై వెంట ఏఎస్సై కిశోర్‌రెడ్డి, కానిస్టేబుల్లు నరేష్, లోకేష్, కోలా ఆంజనేయులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



బీమా పథకాలను ప్రదర్శిస్తున్న మహిళలు

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొండకమర్లలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కొండకమర్ల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగించారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, మరియు అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ బీమా పథకాలపై మేనేజర్ రమేష్‌రెడ్డి ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. బ్యాంక్‌లో తీసుకున్న ద్వాక్రా, పంట, ఇతర వాణిజ్య రుణాలు సకాలంలో చెలిస్తే ప్రభుత్వ రాయితీలు పొందేందుకు అర్హత సాధిస్తారన్నారు. ఇదే సందర్భంలో వెలుగు సీసి హేమభూషణ్ మాట్లాడుతూ ద్వాక్రా రుణాలపై ఎస్‌హెచ్‌జి సంఘాలకు అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ అన్వేష్, క్యాషియర్ సందీప్‌రెడ్డి, మెసెంజర్ ప్రసాద్‌తో బ్యాంకు సిబ్బంది దామోదర్, నూర్ మహమ్మద్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్ శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్ శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఓబులేసుకోనలో స్వాతి నక్షత్రం పూజలు

**తాడిపత్రిరూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశ్వక్సే నారాధన, వాసుదేవపుణ్యా హవాచనము, నవకలశ స్థాపన, తిరుమంజనసేవ, ప్రాకారోత్సవం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.

## శ్రీచాముండేశ్వరిదేవి అలంకారంలో వాసవిమాత

**యాడికి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అమ్మవారిశాలతో పాటు రాయలచెరువు, చందన, నిట్టూరు తదితర గ్రామాల్లో సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా యాడికి శ్రీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శ్రీవాసవిమాత శ్రీచాముండేశ్వరిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సైకో రాజ్యం పోవాలి..సైకిల్ రాజ్యం రావాలి

### -బాబుతో నేను కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె



ఇంటింటి ప్రచారంలో పల్లె

**అమడగూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పురవీధుల్లో సోమవారం ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశంపార్టీ నాయకులు చేపట్టిన బాబుతో నేను అనే కార్యక్రమానికి మాజీ మంత్రి, పట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ సైకో రాజ్యం పోవాలి సైకిల్ రాజ్యం రావాలన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ ఊహించని విధంగా రాజకీయ కక్ష సాధింపు పరిపాలన సాగుతోందన్నారు. భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి తన సొంత రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి ఏర్పాటు చేసుకుని నిలువ వున్న సహజవనరులు ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్లు దోచుకుంటూ మద్యాన్ని తన సొంత పరిశ్రమల ద్వారా ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి, రాష్ట్రాభివృద్ధిని మరిచి జగన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మనందరి కోసం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఎంతో కష్టపడుతున్నారని అందరికి తెలుసన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంగా వుండి మంచి పరిపాలన అందించిన మచ్చలేని నారా చంద్రబాబు నాయుడుని చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలలు జైలులో వున్నారని తనతో సమానంగా జైలులో వుండాలని తన సొంత రాజ్యాంగాన్ని ఉపయోగించి బాబును అక్రమ అరెస్ట్ చేశారన్నారు. ప్రజల పక్షాన గొంతు విప్పే నాయకుల మీద అక్రమ కేసులు, దౌర్జన్యాలు ప్రేరేపిస్తూ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజుల నాయుడు, ప్రధాన కార్యదర్శి రమణ, నాగరాజు, వెంకటేష్, రెడప్ప, ఆదినారాయణరెడ్డి, రామాంజులు, తెలుగుయువత కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కడపల మోహన్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తుమ్మలరెడ్డి సప్లయర్ రమేష్ మాజీ ఎంపిపి రామచంద్ర, అంగడి అమర, రైతు సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు క్రిష్టప్ప, నంజప్ప, ప్రభాకర్‌రెడ్డి, నారాయణస్వామి, కృష్ణప్ప, చంద్ర, అంజి, శీన, ఆనంద్, మూర్తి, మస్తాన్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నింధితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్‌పి నేతలు

**కదిరి టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

నల్లచెరువు మండలంలోని సుబ్బరాయునిపల్లిలో ఒంటరి దళిత కుటుంబంపైన దాడి చేసిన అగ్ర కులాల వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బిఎస్పీ కదిరి నియోజకవర్గ అధ్యక్షులు కోనా సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. సుబ్బరాయునిపల్లిలో యానిమేటర్లుగా పని చేస్తున్నటువంటి రామ్మోహన, అతని సోదరుడు శ్రీనివాసులుపై అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన అగ్రవర్ణాల వారు దాడి చేసి కులం పేరుతో దూషించడం జరిగిందన్నారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన నింధితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బాల్య వివాహాలపై అవగాహన



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి నందు రెడ్స్ స్వచ్ఛంద సంస్థ, కైలాస సత్యార్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, అత్యాచారాల వంటి వాటిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో బాల్య వ్యాహాలు జరిగినచో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించి బాలిక భవిష్యత్తును కాపాడివారవుతారన్నారు. బాలికలకు చిన్నవయస్సులోనే వివాహం అయినచో శారీరకంగా, మానసికంగా, అనారోగ్యపరమైన అనర్థాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ సిఎస్‌డబ్ల్యు రవీంద్ర, పంఛాయతీ సెక్రటరీ రమేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నరసమ్మ, మహిళా పోలీస్ లలిత, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి తీరని మచ్చ...

**తనకల్లు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

విద్యా బుద్దులు నేర్పించాల్సిన గురువే విద్యార్థినీకి గర్బవతిని చేసిన ఘటన తనకల్లు మండలంలో చోటు చేసుకుంది. తనకల్లులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఇంటర్ విద్యార్థినీకి మాయమాటలు చెపి ్ర గర్బవతిని చేయడంతో ఆ విద్యార్థినీ ఒక బిడ్డకు జన్మనిచ్చ్ంది. బాధిత విధ్యార్థినీ ఆ ఉపాధ్యాయుడి దగ్గర 10వ తరగతి చదవడంతో అప్పటి నుండి ఆ విద్యార్థినీపై కన్నేసి, మాయ మాటలు చెప్పి ఈ ఘటనకు పాల్పడినట్లు మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఉపాధ్యాయుడి మాయ మాటలు నమ్మి మోసపోయిన విద్యార్థినీ గతంలో కూడా పోలీస్ స్టేషన్‌లో కీచక ఉపాధ్యాయుడిపై పిర్యాదు చేసినట్లు సమాచారం. బాధిత విధ్యార్థినీ అనంతపురంలోని ఓ ఆసుపత్రిలో ఉన్నట్లు సమాచారం. బాధిత విద్యార్థినీ సమాచారం మేరకు డిఎస్పి శ్రీలత, రూరల్ సిఐ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విఛారిస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా పరాకువాండ్లపల్లికి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## గాయత్రీదేవి అలంకరణలో వాసవి అమ్మవారు

**నల్లచెరువు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నల్లచెరువులోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి దేవస్థానం నందు సోమవారం సగల రాజగోపాల్ కుమారుడు రాధాకృష్ణ, మాలతి కుటుంబ సభ్యులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్యులు అమ్మవారి పూజలో విరివిరిగా పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీఅన్నపూర్ణదేవి అలంకారంలో శ్రీకన్యకాపరమేశ్వరి

**యల్లనూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అమ్మవారిశాలలో శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు సోమవారం శ్రీఅన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అమ్మవారిశాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 16-10-2023 PM 10:36 Page 1



## చంద్రబాబునిరాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు

**- తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**



మాట్లాడుతున్న సవిత

**పెనుకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనలేక అక్రమ కేసులు బనాయించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని ఆమె కార్యాలయంలో విలేకరులతో సవితమ్మ మాట్లాడుతూ.. అక్రమ కేసులు పెట్టి మానసికంగా దెబ్బతీయాలని వైసిపి ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. చంద్రబాబుపై ఉన్నది కేవలం ఆరోపణలు మాత్రమే అన్నారు. 38 రోజులుగా జైలులో పెట్టడం బాధాకరం అన్నారు. సైకో పరిపాలనలో రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తోందన్నారు. ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబుని దూరం చేసి కుట్రలు ఆపాలని మండి పడ్డారు. బాబాయి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని జగన్ ఎలా కాపాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆమె ధ్వజమెత్తారు. చంద్రబాబును తక్షణం జైలు నుంచి విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి.ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, ఎమ్మంచి మాజీ సర్పంచు సోము, త్రివేంద్రనాయుడు, కొండ్రారెడ్డి, ప్రకాష్ వాసుదేవరెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్ర స్వామి ఉత్సవం, కొల్హాపురి మహాలక్ష్మి పూజలు

**- శంకరేశ్వర స్వామికి పూజలు**

**అగళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**






శంకరేశ్వరస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం
మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

మధూడిలో వెలిసిన వీరభద్ర స్వామి శరణ్ణవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామిని రోజుకొక రీతిలో అలంకరించి వేడుకలు నిర్వహిస్తున్నారు. అగళి శంకరేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని చూడముచ్చటగా అలంకరించి వివిధ రకాలపూలతో అలంకరించారు. శరణ్ణవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామినిఊరేగించారు. అనంతరం గంగపూజకార్యక్రమం నిర్వహించిన తర్వాత మళ్లీ స్వామికి శాస్త్రులు సీతారామ శాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రిలు వేద మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. కరణం ప్రకాష్, యజమాని సురేష్, గౌడలు దేవరాజు, శివన్న, శ్రీనివాస్, దొడ్డే రంగేగౌడ్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం అభిషేకం, మహామంగళ హారతితో మొదటి రోజు పూజా కార్యక్రమాలు పూర్తి కావడం రెండో రోజు స్వామిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించారు. వీరభద్ర స్వామిని నిత్య పూజ, అలంకరణ నిర్వహించారు. 26వ తేదిన వీరభద్ర స్వామి అగ్నిగుండ మహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. 27న రథోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. రత్నగిరిలో వెలిసిన మహాలక్ష్మిని రెండో రోజు గాయత్రి రూపంలో అలంకరించారు.

## నిరాశపరచిన పంటకోత ప్రయోగం

**- ఆందోళన చెందుతున్న రైతులు**



పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

**బత్తలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలో ఖరీఫ్ సీజనులో రైతులు సాగుచేసిన వేరుగపంటలో అధికారులు నిర్వహించిన పంట కోత ప్రయోగాలు నిరాశకు గురిచేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. సోమవారం మండలంలోని రాఘవంపల్లి గ్రామంలో రైతు నాగలక్ష్మికి చెందిన సర్వేనెంబరు 73లో 5ఇంటు5 నిష్పత్తిలో ఏఓ ఓబిరెడ్డి పర్యవేక్షణలో ఏఎస్ఓ కేవల్ఎన్ శర్మ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాలలో కేవలం 0.920గ్రాములు దిగుబడి వచ్చింది. దీంతో రైతులు ఆందోళ వ్యక్తం చేశారు. ఈ విధంగా దిగుబడి వస్తే రైతులు ఎలా బతకగలరని, పంటల సాగుకు చేసిన అప్పులు ఏ విదంగా తీరుస్తామనే నిరాశను వ్యక్తంచేశారు. పంటకోత ప్రయోగాలలో విహెచ్ఏ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## బాల్యవివాహలు జరగకుండా చూసుకుందాం

**బత్తలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



బాల్యవివాహాల నిర్మూళనపై మాట్లాడుతున్న ఏపిఎం

నేటి సమాజం అన్ని రంగాలలో ముందంజకు దూసుకు పోతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో అక్కడక్కడా బాల్యవివాహాలు ఇంకా జరుగుతున్నాయని, వాటిని రూపుమాపడంలో స్వయం సహాయక సంఘాల పాత్ర అధికంగా వుండాలని బాల్యవివాహాల నియంత్రణపై రాష్ట్ర అధికారులు అన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ అవగాహాన కార్యక్రమంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, గ్రామీణ, పేదరిక నిర్మూళన సంస్థ కార్యనిర్వాహణ అధికారి ఎండి ఇంతియాజ్ ఆన్‌లైన్ ద్వారా మహిళా సంఘాల ప్రతినిధులకు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలణపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుదర్శన రాజు తదితులు పాల్గొన్నారు.

## సంత మార్కెట్‌ను పునరుద్దరించండి

**- ఎంపిపి రేణుకా కామరాజు**

**అగళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన అగళిలో ప్రతి వారం వారపు సంత నిర్వహించేవారు. కరోనా వచ్చినప్పటి నుంచి నేటి వరకు సంత మార్కెట్‌ను ప్రారంభించకపోవడంతో అటు రైతులు ఇటు చిన్న వ్యాపారులు, మేకలు, గొర్రెలు అమ్మకం కొనుగోలు దారులు ఇలా అన్ని రకాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సత్వరమే సంత మార్కెట్‌ను పునరుద్దరించాలని ఎంపిపి రేణుకా కామరాజు, ఇంజినీరింగ్ కామరాజు తెలిపారు. సదరు విషయాన్ని పంచాయితీ కార్యదర్శి రంగనాథ్‌కు తెలిపారు. ప్రతి వారం సంత మార్కెట్ లేని కారణంగా కూరగాయల అమ్మకం దారులతోపాటు పండ్ల వ్యాపారులు, వ్యవసాయం చేసే సమయంలో రైతులకు కావాల్సిన ఆవులు, ఎనుములు, మేకలు, గొర్రెలను ఇతర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల దళారుల వల్ల అలాంటి వారికి దెబ్బకొడుతోంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని సంతరించుకుని సంత మార్కెట్‌ను పునరుద్దరించాలని కోరారు. మార్కెట్‌కు వచ్చే అమ్మకం దారులకు, కొనుగోలు దారులకు వసతులను ఏర్పాటు చేశామని, నీటి వసతి ఉందని, అందుకే పంచాయితీ వారు చొరవ తీసుకుని సత్వరమే మార్కెట్‌ను ప్రారంభించాలని ఎంపిపి కోరారు.

## వేరుశనగ రైతన్నలకు 40వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోండి

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



వేరుశనగ పంట రైతుతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

రాయలసీమలో గత నాలుగు సంవత్సరాలుగా వరుస కరువుతో అప్పులు చేసి వేరుశనగ పంట సాగు చేసిన రైతున్నలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే ఎకరాకు 40, వేల రూపాయలు పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డిమాండ్ చేశారు. మడకశిర మండల పరిధిలోని కోడిగాని పల్లి గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో తన గోడును విన్నవించుకున్న నింగమ్మ అనే మహిళ రైతు మూడు ఎకరాల పొలంను కౌలుకు తెలుసుకుని ఆ పొలంలో వేరుశనగ పంటను పండించారు. ఆ మహిళ రైతుకు వేరుశనగ పంటలో దిగుబడి లేక రైతు భరోసా కేంద్రం అధికారులు సరైన సూచనలు సలహాలు అందించకపోవడంతో వ్యవసాయ అధికారులు రైతన్నను పండించే పంట వైపుకూడా చూడకుండ వేరుశనగ పంట సాగులో నష్టపోయామని ఆమె తెలిపారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విలకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాయలసీమలో వర్షాలు రాక వివిధ రకాల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వేరుశెనగ బంతిపూలు టమోటా పంటలు నష్టపోయినట్లు రైతులు తెలిపారు. లక్షలు అప్పులు చేసి పంటలు పండిస్తే కనీసం పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందలేదని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. కనీసం ధర కూడా పలకడం లేదు. ప్రభుత్వం పంట నష్టాన్ని గుర్తించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అందించాలని కోరుతున్నారు. గత సంవత్సరంలో పోల్చితే ఈ సంవత్సరం వర్షాలు లేవని అందువల్ల వేరుశనగతోపాటు బంతిపూలు, టమోటా పంటలు పారవేయాల్సి వస్తుందని తెలిపారు. కంది పంటకు పూత దశ వచ్చిన సరైన వర్షాలు లేక పెరుగుదుల తగ్గిందని రైతులు వాపోతున్నారు. దీంతో ఉన్న పంటలను రైతులు పొలంలోనే వదిలేస్తున్నారు. వివిధ రకాల పంటలతో నష్టపోయిన రైతులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పంట నష్టపరిహారం కింద 40 నుంచి 45 వేల రూపాయలు పంట నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల రైతు సంగం అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచు నారాయణగౌడ్, హనుమంతగౌడ్, కరియన్న, కృష్ణమూర్తి, కదిరేపల్లి పంచాయితీ తెదెపా నాయకులు శ్రీరామప్ప, రంగనాథ్, పాండప్ప, రవికుమార్, నాగేంద్ర, రంగదామప్ప, రమేష్, గోవిందప్ప, రామచంద్రప్ప, శ్రీనివాసులు, అశోక్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇంటింటి ప్రచారం

**మడకశిర టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌లు

మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెటి, శ్రీధర్, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌లు మాట్లాడుతూ.. 2024 రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రతి ఒక్కరికీ తెలియపర్చి వైసిపి పార్టీని ఓడగొట్టడమే తమ లక్ష్యమన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో వైసీపీ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయకపోగ ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ప్రగల్బాలు పలకడం పరిపాటిగా మారిందన్నారు. వైసిపి ప్రభుత్వం మోసపూరితమైన మాటలు నమ్మవద్దని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రతి ఇంటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ది గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే మడకశిర నియోజకవర్గంకు మరింత అభివృద్దిని చేసి చూపెడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మంజునాథ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు నరసింహామూర్తి, ప్రభాకర్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, మారుతి, ఆవుల నాగరాజు, గుడిబండ మండల కన్వీనర్ నాగరాజు, పట్టణ అధ్యక్షుడు బాబు, నాగభూషణం మాజీ సర్పంచు తిప్పే నరసప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసనలు

**అగళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ఎఐయుటియుసి ఆధ్వర్యంలో పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు రాష్ట్ర అధ్యక్షులు అశోక్, జిల్లా అధ్యక్షులు గిరీష్, రంగనాయకులు కార్యదర్శి జయవర్దన్ ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.

## బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేస్తూ అవగాహన

**అగళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి తహశీల్దారు కార్యాలయం ముందు బాల్య వివాహాలు చేస్తే జరిగే అనర్థాలపై తహాశీల్దార్ జమానుల్లాఖాన్, ఎంపిడిఓ రవికిరణ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఓ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాల్య వివాహాల వల్ల ఎన్నో అ నర్థాలు వస్తాయని, 18 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహాలు నిర్వహించాలని, బాలికలు ఇంకా అన్ని రకాలుగా వృద్ది చెందకుండా ఉన్నప్పుడే బాల్య వివాహాలు చేస్తే ఇబ్బందులు అని బాల్య వివాహాలను అరికడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి పద్మ, ఏఓ శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి రంగనాథ్, ఆర్ఐ గుర్రన్న ఉన్నారు.

## ఉరవకొండ రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



రూరల్ సీఐగా బాధ్యతలు చేపడుతున్న ఎన్.ప్రవీణ్‌కుమార్

**ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సీఐగా ఎన్.ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టగా ఆయన్ను సర్కిల్ కార్యాలయం సిబ్బందితోపాటు కూడేరు, బెలుగుప్ప ఎస్ఐలు సత్యనారాయణ, రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఎన్.ప్రవీణ్‌కుమార్ సొంత జిల్లా కర్నూల్ కాగా ఆయన తిరుపతిలో వీఆర్‌లో ఉంటూ ఎస్ఐ నుండి సీఐగా పదోన్నతి పొంది ఇక్కడికి బదిలీ ఆయ్యారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సీఐ బి.శేఖర్ సెలవు నుండి వీఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్ విలేఖరులతో మాట్లాడుతూ సిబ్బంది, ప్రజల సహకారంతో ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని కూడేరు, బెలుగుప్ప, వజ్రకరూరు, విడపనకల్లు, పాల్తూరు స్టేషన్ల పరిధిలో నేరాలను నియంత్రించడానికి అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకట్ట వేయడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు.

## స్మశాన స్థలం కబ్జాకాకుండా చూడండి

**- తహాశీల్దార్‌ను కోరిన సిపిఐ నాయకులు**

**బత్తలపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



అధికారిణికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

మండలకేంద్రంలోని హింధూ స్మశాన వాటిక కబ్జా కాకుండా చూసుకోవాలని సిపిఐ నాయకులు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. సోమవారం వారు స్ధానిక తహాశీల్దార్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలకేంద్రంలో హిందూ స్మశాన వాటిక కబ్జాకు గురవుతోందన్నారు. అంతేకాక పెరిగిన జనాభాకు అనుగుణంగా స్మశాన స్థలం లేనందన స్మశాన వాటికకు అధికారులు స్థలం కేటాయించాలని కోరుతున్నామన్నారు. అదేవిదంగా ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బిల్లులు చెల్లించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు రైతులకు ట్రాన్‌ఫార్మర్‌లు ఏర్పాటుకు పెద్దమొత్తంలో డబ్బులు అడుగుతున్నారని సిపిఐ నాయకులు ఆరోపించారు. పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యుత్ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడం ధారుణమన్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులక వినతిపత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కాటమయ్య, మండల అధ్యక్షులు గోగుల వెంకటేషు, స్ధానిక నాయకులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## వినూత్నంగా నిరసన

**అగళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న తేదేపా నాయకులు

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ వినూత్నంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహం ముందు కూర్చుని నిరసన తెలియజేశారు. చేతికి సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఎంతో అనుభవంతో వెనుకబడిన రాష్ట్రాన్ని విభజిత ఆంధ్రప్రదేశ్‌ను రోజూ 18 గంటలు కష్టపడుతూ అభివృద్దివైపు పరుగులు పెట్టిస్తుంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు మళ్లీ అధజకారంలోకి వస్తాడని, అంతర్గత సర్వేలో తేలడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి జైల్లో బందించారని, న్యాయానికేసంకెళ్లు.. చంద్రబాబు విడుదల ఎప్పుడు అంటూ నినాదాలుచేశారు. సత్వరమే బాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేవాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి ఉమేష్, మాజీ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి రాజన్న, నాయకులు జయరామ్, ఏటిఎం కరియన్న, బసవరాజు, గ్యాస్ కరియన్న, చిగనాగప్ప, రామాపురం జయరామ్, ఉమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుక్షణం సంక్షేమాభివృద్ధి గూర్చి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి జగన్..!

**- నవంబర్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం**

**- వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**




విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

అనుక్షణం ప్రజా సంక్షేమం, అభివృద్ధి గూరి చ్ఛ ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కొనియాడారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, గ్రామీణ విస్తృతస్థాయి సమావేశాలు ఉదయం, మధ్యాన్నం మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, గ్రామీణ అధ్యక్షులు బోయ సుంకన్నల అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ పట్టణ, గ్రామీణ కమిటీలతోపాటు అనుబంధ కమిటీల బాధ్యులను అందరికీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సారసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకొచ్చిన సచివాలయ, వాలంటరీ వ్యవస్థల వల్ల చేకూరుతున్న ప్రయోజన ం, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్ది, గత టీడీపీ ప్రభుత్వ అవినీతిను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉరవకొండలో వైఎస్సారసీపీ జండా ఎగురవేసి సీయంకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచి నాలుగున్నరేళ్ళయినా పయ్యావుల కేశవ్ ఏనాడూ ప్రజలకు అందుబాటులో లేరని విమర్శించారు. అవినీతి కేసులో చంద్రబాబు అరెస్టు అయితే ఒక్క ఆందోళన కార్యక్రమంలోనూ పాల్గొనలేదని ఆయన హైదరాబాద్, విజయవాడలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త, కమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు కె.వి.రమణ, బి.తేజోనాథ్, జోగి వెంకటేష్, కె.గోవిందు, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ బోయ సుశీలమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, వైసీపీ బీసీ, పంచాయతీరాజ్ విభాగాల అధ్యక్షులు సి.పి.వీరన్న, యం.బసవరాజు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు చంగల మహేష్, పీఏసీఎస్ అధ్యక్షలు వడ్ల షేక్షావతి, వక్ఫ్ బోర్డు సభ్యులు జీయంఎస్.మీరాన్‌బాషా, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య పాల్గొన్నారు.

## జానకమ్మలేని లోటు పూడ్చలేనిది..!

**-సంతాప సభలో కాంగ్రెస్ నాయకులు**



జానకమ్మ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు జానకమ్మ లేనిలోటు పార్టీకు పూడ్చలేనిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిధిగృహంలో సోమవారం ఇటీవల పాముకాటుతో మృతి చెందిన జానకమ్మ సంతాప సభ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ఆమె చి త్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొనే జానకమ్మ భౌతికంగా దూరమైనా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కోసం అంకితభావంతో పనిచేయడమే ఆమెకు మనమిచ్చే ఘన నివాళలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ వడ్ల ఆంజినేయులు, డీసీసీ కార్యదర్శులు సోనియా శీనా, ఉరవకొండ మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, కార్యదర్శి హిదాయత్ ఖాన్, వజ్రకరూరు మండల కన్వీనర్ పందికుంట శ్రీకాంత్‌వర్మ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదరి శ్ర పోసా రాము, నాయకులు జంగ్లీ నగేష్, చెట్ల రాముడు, గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలో 54వేల ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

**- రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలు అందుబాటులో తీసుకొస్తున్నాం**

**- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



అంగన్‌వాడీ పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే


**ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎన్.జగన్మోహన్‌రెడ్డి వైద్య ఆరోగ్య శాఖలో 54వేల ఉద్యోగాలను భర్తీ చేశారని ఇది చారిత్రాత్మకమైన విషయమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని సచివాలయం-1 పరిధిలో సోమవారం స్థానిక జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు తలదన్నేల తీర్చిదిద్దగా ప్రభుత్వం వైద్యశాలల్లో ఎన్నో మెరుగైన వసతులు, నాణ్యమైన మందులను అందబాటులోకి తెచ్చిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10వేలకు పైగా విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పాటు చేయడమే కాకుండా 500కుపైగా అర్బన్ హెల్త్ సెంటర్లను తీసుకొచ్చిందన్నారు. 3,900 జబ్బులను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పిసో ందన్నారు. కొత్తగా 104, 108 వాహనాలను సమకూర్చి ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై భరోసాను తీసుకొచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, అంగన్‌వాడీ పౌష్టికాహార ప్రదర్శనను తిలకించి వైద్యం కోసం వచ్చిన రోగులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జి.హరిప్రసాద్, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్, వక్ఫ్ బోర్డు సభ్యుడు జీయంఎస్.మీరాన్‌బాషా, వైసీపీ పంచాయతీరాజ్ విభాగ ం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, జి.కె.సుబ్బలక్ష్మి, నిర్మలమ్మ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొనగా సీహెచ్‌సీ సీనియర్ వైద్యురాలు డాక్టర్ శైలజ, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్ బృందం రోగులను పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేసింది.

## ధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉధ్భవలక్ష్మి అమ్మవారు



ధాన్యలక్ష్మి దర్శనమిచ్చిన ఉద్భవలక్ష్మి అమ్మవారు



బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని



గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన ఉరగాద్రి చౌడేశ్వరిదేవి



గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన ఈశ్వరమ్మ అమ్మవారు

**ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శోభకృత్ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ విదియ సోమవారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉధ్భవలక్ష్మి ఆలయంలో అమ్మవారు ధాన్యలక్ష్మిగా దర్శనమివ్వగా ఉరవకొండ పట్టణంలోని ఉరగాద్రి చౌడేశ్వరి, ఈశ్వరమ్మ ఆలయాల్లో అమ్మవార్లు గాయత్రి దేవిగా దర్శనమిచ్చారు. దుర్గాభవాని ఆలయంలో అమ్మవారు బాలత్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. అమ్మవార్ల మూలవిరాట్‌లను ప్రత్యేకంగా, శోభాయమానంగా తీర్చిదిద్దారు. అమ్మవార్ల దివ్యమంగళ రూపాన్ని భక్తులు దర్శించుకొని మంత్రముగ్దులయ్యారు. ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## ట్రాక్టర్, వ్యవసాయ పరికరాలను ధ్వంసంచేసి కాల్చేసిన దుండగులు..!

**- రూ.2 లక్షలుకుపైగా ఆస్తినష్టం వాటిల్లిందంటున్న బాధిత రైతులు**

**- వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురంలో అర్ధరాత్రి తరువాత ఘటన**



వ్యవసాయ పరికరాలను ధ్వంసంచేసి కాల్చివేసిన దృశ్యాలు

**ఉరవకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరుమండలం జరుట్లరాంపురంగ్రామంలో రైతులు జి.రాఘవయ్య, జి.శ్రీనివాసులు, జి.నరసప్ప, జి.పి.రామాంజినేయులు అనే రైతులకు చెందిన తోటలపై దుండగులు ఆదివారం అర్ధరాత్రి తరువాత దాడిచేసి అక్కడ నిలిపివుంచిన ట్రాక్టర్‌తోపాటు పంటలకు నీటిని సరఫరా చేయదానికి వినియోగించే గేట్‌వాళ్లు, పైపులు, ఆయిల్‌ఇంజన్‌కాల్చిబోరును పూడ్చివేయడంతోపాటు డ్రిప్‌వైర్లను ధ్వంసం చేశారు. దీంతో బాధిత రైతులకు 2 లక్షల రూపాయలకుపైగానే ఆస్తినష్టంసంభవించింది. బాధిత రైతులు మాట్లాడుతూ గతంలోనూ ఇలాంటిఘటనలే జరిగినా తాము పట్టించుకోలేదన్నారు. తమకు కొందరు కక్ష కట్టి ఆర్థికంగా దెబ్బతీయాలని ఇలా చేశారని రాబోవు రోజుల్లో మాపై భౌతికంగా దాడులుచేసేఅవకాశం లేకపోలేదన్నారు. ఇంతకు మునుపు పీఏబీఆర్‌డ్యాంకు వెళ్లే పొలందారిలో విషయంలోజరిగినఅన్యాయాన్ని తాము ప్రశ్నించామన్నారు. దీంతో తమపై కక్షకట్టి కొందరు రాజకీయ నాయకులు ఈ విషయంలో కలుగజేసుకొని తమ ఆస్తులపై దాడులు చేయించినట్లు అనుమానం ఉందన్నారు. కాగా తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు జిల్లాఎస్పీ కేకేఎన్.అన్బురాజన్‌తోపాటు ఉరవకొండరూరల్‌సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్‌ను కలిసి న్యాయం చేయాలని వినతిపత్రాలు అందజేశారు.

## వైభవంగా బూదగవి మారెమ్మ జల్ది బిందెపూజ



అమ్మవారి జల్ది బిందెల ఊరేగింపు దృశ్యం

**ఉరవకొండ,అక్టోబర్16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బూదగవి గ్రామంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన వెలసిన శ్రీగౌరసంద్రం మారెమ్మఆలయ 54వ వార్షికోత్సవంలో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ విదియ సోమవారం అమ్మవారి జల్ది బిందెపూజ వైభవంగా జరిగింది. ఉరవకొండ పట్టణం నుండి అమ్మవారి జల్ది బిందెలతో ఆలయం వరకు మేళతాళాలతో భారీ ఊరేగింపు కొనసాగనుంది. మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం జరుగగా రాత్రి భజన కార్యక్రమాలు కొనసాగాయి. మంగళవారం మధ్యాన్నం కుంభారాధన, అన్నదాన కార్యక్రమం, 3 గంటల నుండి 6 గంటల వరకు అమ్మవారి గ్రామోత్సవం రాత్రి గుఱ్ఱముల ఆట, భజన కార్యక్రమాలు తెల్లవార్లూ కొనసాగుతాయని ఆలయ కమిటీ తెలిపింది.

